
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి.. www.suryaa.com


EVENING EDITION


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM www.suryaa.com
శుక్రవారం
17-10-2025
పేజీలు: 02


# తెలుసు కదా రివ్యూ



ఈ దీపావళి కానుకగా థియేటర్స్ లో ట్రీట్ ఇచ్చేందుకు వచ్చిన లేటెస్ట్ చిత్రాల్లో స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా రాశిఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతూ చేసిన చిత్రం ''తెలుసు కదా'' కూడా ఒకటి. మరి ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం రండి.తన చిన్ననాటి నుంచే అనాథగా పెరిగిన వరుణ్ (సిద్ధూ జొన్నలగడ్డ) అన్ని విషయాల్లో చాలా క్లారిటీగా నిజాయితీగా ఉంటాడు, అలానే తనకంటూ ఒక కుటుంబం ఖచ్చితంగా ఉండాలని కోరుకుంటాడు. ఇలా ఆల్రెడీ ఒకమ్మాయిని ప్రేమించి బ్రేకప్ అయ్యాక తన లైఫ్ లోకి అంజలి శర్మ (రాశిఖన్నా) వస్తుంది. అలా తమ పరిచయం పెళ్లివరకు వెళుతుంది కానీ వారిలో ఒకరు వల్ల పిల్లలు పుట్టరని తెలుస్తోంది. ఈ సమయంలో తమ లైఫ్ లోకి ఎంటర్ అయ్యిన ఓ డాక్టర్ రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) తమకు సాయం చేస్తానని చెప్తుంది. మరి ఇక్కడ నుంచి వీరి జర్నీ ఎలా సాగింది? ఈ రాగ ఎవరు? ఆమె ఎందుకు వరుణ్, అంజలి లైఫ్ లోకి వచ్చింది? వరుణ్ కోరుకున్న కుటుంబం దక్కిందా లేదా? అంజలి ఎందుకు వరుణ్ నుంచి విడిపోవాలి అనుకుంటుంది? మళ్లీ వీరిద్దరూ కలుస్తారా లేదా అనేది తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాలి.తన చిన్ననాటి నుంచే అనాథగా పెరిగిన వరుణ్ (సిద్ధూ జొన్నలగడ్డ) అన్ని విషయాల్లో చాలా క్లారిటీగా నిజాయితీగా ఉంటాడు, అలానే తనకంటూ ఒక కుటుంబం ఖచ్చితంగా ఉండాలని కోరుకుంటాడు. ఇలా ఆల్రెడీ ఒకమ్మాయిని ప్రేమించి బ్రేకప్ అయ్యాక తన లైఫ్ లోకి అంజలి శర్మ (రాశిఖన్నా) వస్తుంది. అలా తమ పరిచయం పెళ్లివరకు వెళుతుంది కానీ వారిలో ఒకరు వల్ల పిల్లలు పుట్టరని తెలుస్తోంది. ఈ సమయంలో తమ లైఫ్ లోకి ఎంటర్ అయ్యిన ఓ డాక్టర్ రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) తమకు సాయం చేస్తానని చెప్తుంది. మరి ఇక్కడ నుంచి వీరి జర్నీ ఎలా సాగింది? ఈ రాగ ఎవరు? ఆమె ఎందుకు వరుణ్, అంజలి లైఫ్ లోకి వచ్చింది? వరుణ్ కోరుకున్న కుటుంబం దక్కిందా లేదా? అంజలి ఎందుకు వరుణ్ నుంచి విడిపోవాలి అనుకుంటుంది? మళ్లీ వీరిద్దరూ కలుస్తారా లేదా అనేది తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాలి.ఈ సినిమాలో కోర్ లైన్ ఒక మూమెంట్ లో ఇంట్రెస్టింగ్ గానే అనిపిస్తుంది కానీ ఇది మరీ అంత కొత్తదేమి కాదు బాగా సినిమాలు చూసేవారికి అయితే ఇంకా ఫ్లాట్ గా ఇది అనిపించవచ్చు. ఈ ప్రాసెస్ లో కథనం వీలైనంత తేలికగా ఉండాలి కానీ ఇందులో నడిచే కథనం ఒకింత కన్ఫ్యూజ్డ్ గా అనిపించే అవకాశం ఉంది. సిద్ధూ రోల్ క్లారిటీగానే అనిపిస్తుంది కానీ తన చుట్టూతా అల్లుకున్న కథనం ఇతర పాత్రలతో సన్నివేశాలుతో కామన్ ఆడియెన్స్ ఇమడాలి అంటే కొంచెం సమయం పట్టేలా అనిపిస్తుంది. సో ఇది అందరకీ కనెక్ట్ అవుతుంది అని చెప్పలేం. అలాగే కొంతమేర సినిమా బాగుంది అనుకునే మూమెంట్స్ లోనే మరికొంత సేపటికే రెగ్యులర్ గానే అనిపిస్తుంది. ఇలా పూర్తి స్థాయిలో కథనం అంతంత మాత్రం గానే అనిపిస్తుంది. అలాగే ఒక సిద్ధూ రోల్ బాగానే ఉంది క్లారిటీ గానే వెళుతుంది కదా అనిపిస్తుంది. కానీ ఇదే ఐడియాలజీ ఒకవేళ రాశిఖన్నాకి కూడా ఉండి ఉంటే? ఇలాంటి క్లారిటీలు మిస్ అయ్యినట్టు అనిపిస్తుంది. అలాగే సెకండాఫ్ లో కథనం ఇది వరకు చూసిన కొన్ని భార్యాభర్తల సినిమాలని కూడా తలపిస్తుంది. కాకపోతే ఇది కొంచెం ట్రెండీ వెర్షన్ అనుకోవాలి. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ ''తెలుసు కదా'' చిత్రం యువత వరకు అక్కడక్కడా ఓకే అనిపించే రెగ్యులర్ రోమ్ కామ్ డ్రామా అనుకోవచ్చు. సిద్ధూ రోల్ వరకు యువత కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది కానీ మిగతా ప్రాసెస్ అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే అవకాశం తక్కువ ఉంది. సో ఈ సినిమా ఈ దీపావళి వీకెండ్ లో కొన్ని మూమెంట్స్ వరకు ఓకే అనిపిస్తుంది.



## ఓటిటిలో వచ్చేసిన కిష్కింధపురి

మన టాలీవుడ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా దర్శకుడు కౌశిక్ పెగళ్ళపాటి తెరకెక్కించిన సాలిడ్ హారర్ థ్రిల్లర్ హిట్ చిత్రమే 'కిష్కింధపురి'. నటుడు, డాన్స్ మాస్టర్ శాండీ విలన్ గా నటించిన ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి మార్కులు వచ్చాయి. ఇలా థియేటర్స్ లో అలరించిన ఈ చిత్రం ఫైనల్ గా ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఈ చిత్రాన్ని జీ 5 సొంతం చేసుకోగా అందులో నేటి నుంచి అందుబాటులోకి వచ్చేసింది. మరి ఈ సినిమాని అప్పుడు మిస్ అయ్యినవారు ఇప్పుడు తప్పకుండ ఓటిటిలో ట్రై చేయవచ్చు. ఇక ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించగా సాహు గారపాటి నిర్మాణం వహించారు.




## సెమీస్‌కు ఆసీస్.. బంగ్లాదేశ్‌పై ఘనవిజయం

మహిళల వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్స్ ఆస్ట్రేలియా సెమీస్‌కు దూసుకెళ్లింది. గురువారం విశాఖపట్నం వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆసీస్.. 10 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తుచేసి ఈ టోర్నీలో సెమీస్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 199 పరుగుల లక్ష్యాన్ని కంగారూ ఓపెనర్లు కెప్టెన్ అలిస్సా హీలి (77 బంతుల్లో 113 నాటౌట్, 20 ఫోర్లు), ఫోబె లిచ్‌ఫీల్డ్ (72 బంతుల్లో 84 నాటౌట్, 12 ఫోర్లు, 1 సిక్స్) 24.5 ఓవర్లలోనే దంచేశారు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు అజేయంగా 202 రన్స్ జోడించి మ్యాచ్‌ను పూర్తి ఏకపక్షంగా మార్చేశారు. ఇదే వేదికపై భారత్‌తో ముగిసిన మ్యాచ్‌లో వీరోచిత శతకంతో చెలరేగిన హీలి.. అదే జోరును కొనసాగిస్తూ బంగ్లా బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడింది.

## భారీగా పెరిగిన బంగారం ధర




బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి.. సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశికి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇవాళ ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, రేపు (అక్టోబర్ 18) ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.




## మంధాన, అభిషేక్‌కు అవార్డులు


భారత క్రికెటర్లు స్మృతి మంధాన, అభిషేక్ శర్మ సెప్టెంబర్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులు గెలుచుకున్నారు. ఇటీవలే ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్.. ఏడు మ్యాచ్‌ల్లోనే 314 రన్స్ చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును సొంతం చేసుకున్నాడు. అంతేగాక టీ20 ఫార్మాట్‌లో నెంబర్ వన్ ర్యాంకుకూ ఎగబాకిన అతడు.. తాజాగా ఐసీసీ అవార్డునూ గెలుచుకోవడం గమనార్హం. ఇక మహిళల విభాగంలో ఓపెనర్ మంధాన.. గత నెలలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌లో రెండు శతకాలు, ఓ అర్ధ శతకంతో రాణించింది. గత నెలలో నాలుగు మ్యాచ్‌లు ఆడి 308 రన్స్ చేసింది.



## పిచ్చెక్కిస్తున్న నేషనల్ క్రష్

ఈ ఫొటో షూట్ లో రష్మిక సంప్రదాయానికి ఆధునికతను జోడించి ఎంతో అందంగా కనిపించింది. ఆమె నాజూకు నడుమందాలు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ప్రతీ ఫొటో అందానికి పరాకాష్ట అన్నట్లుగా ఉంది. రష్మిక తన జుట్టును ముడివేసి.. పువ్వులతో అలంకరించడం సంప్రదాయ లుక్ ను జోడించింది. ప్రస్తుతం రష్మిక తన లేటెస్ట్ మూవీ 'థామా' మూవీ ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఇందులో భాగంగానే గ్లామరస్ గా ముస్తాబైన ఫొటో షూట్ షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ. 'గీతా గోవిందం' సినిమాతో కుర్రాళ్ళ హృదయాలను కొల్లగొట్టిన రష్మిక.. వరుస సినిమాలు చేస్తూ కెరీర్ లో సక్సెస్ ఫుల్ గా రాణిస్తోంది.

## ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. పిల్ అవసరమా అని అడిగిన నిందితుడు



ఇంజినీరింగ్ విద్యార్థినిపై క్లాస్‌మేట్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత పిల్ కావాలా అని ఆమెను అడిగాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల జీవన్ గౌడ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. ఏడో సెమిస్టర్‌లో ఉండాల్సిన అతడు చదువులో వెనుకపడటంతో ఆరో సెమిస్టర్‌లో కొనసాగుతున్నాడు. కాగా, అక్టోబర్ 10న లంచ్ బ్రేక్‌లో ఏడో సెమిస్టర్ చదువుతున్న క్లాస్‌మేట్‌కు జీవన్ పలుసార్లు ఫోన్ చేశాడు. ఏడో అంతస్తులోని ఆర్కిటెక్చర్ బ్లాక్ దగ్గర తనను కలవమని చెప్పాడు. ఆమె అక్కడకు చేరుకోగా బలవంతంగా ముద్దు పెట్టుకోవడానికి ప్రయత్నించాడు. ఆ విద్యార్థిని లిఫ్ట్‌లో వెళ్లగా ఆమెను అనుసరించాడు. ఆరవ అంతస్తులోని మెన్స్ టాయిలెట్‌లోకి ఆ యువతిని లాక్కెళ్లాడు. డోర్ లాక్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. కొంత సమయం తర్వాత ఆమెకు ఫోన్ చేసి గర్భం రాకుండా ఉండేందుకు పిల్ అవసరమా అని అడిగాడు. మరోవైపు తొలుత ఫిర్యాదు చేసేందుకు బాధిత విద్యార్థిని సంకోచించింది. తన స్నేహితురాళ్లకు ఈ విషయం చెప్పింది. ఆ తర్వాత తల్లిదండ్రులకు జరిగిన సంఘటన వివరించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 15న పేరెంట్స్‌తో కలిసి హనుమంతనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడైన జీవన్ గౌడను అరెస్ట్ చేశారు. అయితే ఈ సంఘటన రాజకీయ దుమారానికి దారితీసింది. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది.

02 EVENING EDITION
శుక్రవారం | 17 అక్టోబర్ 2025 4PM
www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## దీపావళికి ముందే ఢిల్లీలో డేంజర్ బెల్స్.. 350 దాటిన గాలి నాణ్యత సూచీ

దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి డేంజర్ బెల్స్ మోగిస్తోంది. దీపావళి పండుగకు ముందే రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత క్షీణించింది. శుక్రవారం వరుసగా మూడో రోజు వాయు నాణ్యత సూచిక చాలా పేలవమైన స్థాయిలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 350 దాటింది. అత్యధికంగా బావనా ప్రాంతంలో ఏక్యూఐ 367గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో 276, చాందిని చౌక్‌లో 310, ద్వారకా సెక్టార్ 8లో ఏక్యూఐ 305గా, నెహ్రూ నగర్‌లో 269, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (టెర్మినల్ 3) వద్ద 221, రోహిణి ప్రాంతంలో 245, పూసాలో 224, ఇండిగా గేట్ పరిసర ప్రాంతాల్లో 200గా ఏక్యూఐ నమోదైంది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, AQI 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక AQI 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, AQI 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, AQI 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.




## ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెండ్

నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు సక్రమంగా నిర్వహించని ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సస్పెండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు, ఉపాధ్యాయులు విధులకు హాజరుకావడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు పాఠాలు సరిగా చెప్పడం లేదని తేల్చారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 9న జరిగిన సమావేశంలో ఈ విషయం వెలుగులోకి రావడంతో డీఈవో ఈ ఆదేశాలు జారీ చేశారు.



## చైనా కరెన్సీలో అధికంగా రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్

రష్యా చమురుకు సంబంధించిన కొన్ని చెల్లింపులను భారత్, చైనా కరెన్సీ యువాన్‌లో జరిపిందని రష్యా ఉప ప్రధాన మంత్రి అలెగ్జాండర్ నోవాక్ పేర్కొన్నారు. అయితే, అధిక లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. యువాన్ రూపంలో చెల్లించిన మొత్తం స్వల్పమని ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. భారతదేశం తమ దేశం నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, భారత్‌పై తమకు నమ్మకం ఉందని, రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగుతుందని అలెగ్జాండర్ అన్నారు.




## పీఎఫ్ డబ్బుల విత్‌డ్రా.. ఇక కారణాలు చెప్పనక్కర్లేదు!

ఉద్యోగులకు శుభవార్త. అత్యవసర సమయాల్లో, అనారోగ్యం, విద్య, వివాహం, గృహ అవసరాలు వంటి వాటికి 100 శాతం వరకు పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఉద్యోగులు తమ వాటాతో పాటు యజమాని జమ చేసిన డబ్బును కూడా పూర్తిగా తీసుకోవచ్చు. వివాహం, విద్య కోసం ఇంతకుముందు పరిమితులు ఉండగా, ఇప్పుడు విద్యకు 10 సార్లు, వివాహానికి 5 సార్లు ఉపసంహరణలు చేసుకోవచ్చు. కనీసం 12 నెలల సర్వీస్ ఉంటే చాలు, ఎలాంటి కారణాలు చెప్పాల్సిన అవసరం లేదు.

# డ్యూడ్ రివ్యూ




'లవ్ టుడే'తో యూత్‌ని ఆకట్టుకున్న తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్, 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజుతో కలిసి నటించిన తాజా చిత్రం 'డ్యూడ్'. తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించారు. పాటలు బ్లాక్‌బస్టర్ కావడంతో భారీ అంచనాల మధ్య ఈచిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం. మంత్రి ఆదికేశవులు (శరత్ కుమార్) కుమార్తె కుందన (మమితా బైజు). మేనత్త కుమారుడు గగన్ (ప్రదీప్ రంగనాథన్)ను చిన్నప్పటి నుంచే ప్రేమిస్తుంది. అయితే, గగన్ ఆమె ప్రేమను తిరస్కరిస్తాడు. లవ్ ఫెయిల్యూర్‌తో బెంగళూరు వెళ్లిపోతుంది కుందన. ఈ దూరం గగన్‌కు తన ప్రేమను అర్థమయ్యేలా చేస్తుంది. వెంటనే మామ (శరత్ కుమార్) దగ్గరకు వెళ్లి కుందనను పెళ్లి చేసుకుంటానని చెబుతాడు. ఆనందంగా ఒప్పుకున్న మంత్రి పెళ్లికి సిద్ధమవుతారు. అయితే, గగన్-కుందన పెళ్లికి అడ్డుపడిన సమస్య ఏమిటి? మధ్యలో కుందన ఎందుకు పెళ్లి వద్దని అంటుంది? గగన్ తల్లి (రోహిణి), కుందన తండ్రి (శరత్ కుమార్) మధ్య మాటలు ఎందుకు లేవు? చివరకు గగన్ చేసిన త్యాగం ఏంటి? అనేదే మిగతా కథ. 'డ్యూడ్' సినిమా కథలో కొత్తదనం కోసం చూస్తే నిరాశే మిగులుతుంది. చిన్నప్పటి నుంచి ఉన్న ప్రేమ, బ్రేకప్, ఫ్యామిలీ ఎమోషన్స్, చివరకు పరువు హత్యల చుట్టూ కథ తిరుగుతుంది. ఇదివరకే చాలా సినిమాల్లో చూసిన సన్నివేశాలే కనిపిస్తాయి. అయితే, ఒక రొటీన్ కథను తెరపై ప్రేక్షకులు కొత్తగా ఫీలయ్యేలా చేయడంలో ఈ సినిమా విజయం సాధించింది. దీనికి ప్రధాన కారణాలు రెండు అందులో ఒకటి ప్రదీప్ రంగనాథన్ నటన మరియు సాయి అభ్యంకర్ సంగీతం. గగన్ పాత్రలో ప్రదీప్ రంగనాథన్ అద్భుతమైన నటన కనబరిచారు. స్టార్టింగ్ నుంచి క్లైమాక్స్ వరకు తన ఎక్స్‌ప్రెషన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేశాడు. ఆయన నటన, మేనరిజమ్స్ ఈ తరం యువతకు బాగా కనెక్ట్ అవుతాయి. రొటీన్ సన్నివేశాలను సైతం తన పెర్ఫార్మెన్స్‌తో రిలేటబుల్‌గా మార్చేశాడు. 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు సహజమైన నటనతో ఆకట్టుకుంది. మంత్రి పాత్రలో శరత్ కుమార్ నటన సినిమాకు ఫన్నీ టచ్ ఇచ్చింది. అవసరమైన చోట సీరియస్‌గా కనిపించి, పాత్ర ట్రాన్స్‌ఫర్మేషన్‌ను బాగా పండించారు. రోహిణి, ఇతర నటీనటులు తమ పాత్రల పరిధిలో బాగా నటించారు. సూర్య నటించిన ఆకాశం నీ హద్దురా సినిమాకు అసిస్టెంట్ దర్శకుడిగా చేసిన కీర్తిశ్వరన్ దర్శకుడిగా మారి చేసిన చిత్రం డ్యూడ్. చేసింది మొదటి సినిమే అయిన అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను తెరకెక్కించాడు. అలాగే ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం ప్రాణం పోసిందని చెప్పవచ్చు. విడుదలకు ముందే పాటలు హిట్టవ్వడం. నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా ఉండడం సినిమాకు ప్లస్ అని చెప్పవచ్చు. చివరిగా 'డ్యూడ్' ఒక రొటీన్ ప్రేమ కథ అయినప్పటికీ హీరో ప్రదీప్ రంగనాథన్ అవుట్ స్టాండింగ్ పర్ఫామెన్స్, మరియు సాయి అభ్యంకర్ సంగీతం సినిమాను నిలబెట్టాయి. ఇది క్లాస్ పీకే సినిమా కాదు, పీఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా ఉన్న చిత్రం. ఈ తరం ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే అంశాలు పుష్కలంగా ఉండటం వలన, కొత్త అనుభూతిని ఆశించకుండా, ప్రదీప్ రంగనాథన్ నటనను ఎంజాయ్ చేయడానికి థియేటర్‌కు వెళ్ళొచ్చు.




### హెచ్-4 వీసాదారుల ఉద్యోగ హక్కుపై
## అమెరికా సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

అమెరికాలో నివసిస్తున్న వేలాది భారతీయ టెక్ నిపుణుల కుటుంబాలకు శుభవార్త అందింది. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు అమెరికాలో ఉద్యోగాలు చేసుకునే హక్కును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి యూఎస్ సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో దాదాపు దశాబ్ద కాలంగా కొనసాగుతున్న న్యాయపోరాటానికి తెరపడినట్లయింది. ఈ నిర్ణయంతో వేలాది భారతీయ కుటుంబాల్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయి, వారిలో ఆనందం వెల్లివిరిసింది.హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు ఉద్యోగాలు చేసుకునేందుకు అనుమతించే 'హెచ్-4 ఈఏడీ' విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ 'సేవ్ జాబ్స్ యూఎస్ఏ' అనే సంస్థ చాలా కాలంగా న్యాయపోరాటం చేస్తోంది. ఈ విధానం వల్ల అమెరికన్ల ఉద్యోగావకాశాలు దెబ్బతింటున్నాయని ఆ సంస్థ వాదిస్తోంది. అయితే, ఈ పిటిషన్‌పై విచారణ జరపడానికి సుప్రీంకోర్టు ఆసక్తి చూపలేదు. ఫలితంగా కింది కోర్టు ఇచ్చిన తీర్పు అమల్లో ఉంటుంది. అంటే హెచ్-4 వీసాదారుల ఉద్యోగ హక్కు ఇకపై కూడా కొనసాగుతుంది.2015లో నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుని, ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ఇది ఒక వరంలా మారింది. ఈ సదుపాయం లేకపోతే గ్రీన్ కార్డ్ వచ్చేంత వరకు వారు ఖాళీగా ఉండాల్సి వచ్చేది. హెచ్-4 వీసాదారుల్లో అత్యధికులు ఉన్నత విద్యావంతులు, నైపుణ్యం కలిగిన భారతీయ మహిళలే కావడం గమనార్హం. ఈఏడీ విధానం వల్ల వారు అమెరికాలో తమ కెరీర్‌లను కొనసాగించగలుగుతున్నారు. అనేక మంది పెద్ద కంపెనీలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడగా, మరికొందరు సొంతంగా వ్యాపారాలు కూడా ప్రారంభించారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ హయాంలో ఈ విధానాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. దీంతో చాలా కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్ణయంతో చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయినప్పటికీ, భవిష్యత్తులో రాజకీయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం లేకపోలేదని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ప్రస్తుతానికి ఈ నిర్ణయం అమెరికాలోని భారతీయ వృత్తి నిపుణులకు, వారి కుటుంబాలకు గొప్ప స్థైర్యాన్ని ఇచ్చింది. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

### అద్దెకు వచ్చిన వారి బాత్రూమ్ బల్బ్ హోల్డర్‌లో
## సీక్రెట్ కెమెరా పెట్టించిన యజమాని
### ఇంటి యజమాని మరియు ఎలక్ట్రీషియన్‌పై కేసు నమోదు



వెంగల్‌రావ్‌నగర్‌లో బాత్రూమ్ బల్బ్ హోల్డర్‌లో సీక్రెట్ కెమెరా అమర్చి, వివాహిత స్నానం చేస్తున్న దృశ్యాలను రికార్డ్ చేసిన ఇంటి యజమాని. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మధురానగర్ పోలీసులు. జవహర్ నగర్‌లోని అశోక్ యాదవ్‌కు చెందిన ఇంట్లో తన భర్తతో నివసిస్తున్న ప్రైవేట్ ఉద్యోగంలో పనిచేసే వివాహిత (23). ఈ నెల 4న, బాత్రూమ్‌లోని విద్యుత్ బల్బ్ పనిచేయడం లేదని ఇంటి యజమాని అశోక్ యాదవ్‌కు చెప్పిన వివాహిత. అతను ఎలక్ట్రీషియన్ ద్వారా బల్బ్ రిపేర్ చేయించగా.. ఈ నెల 13న, బాత్రూమ్‌లోని బల్బ్ హోల్డర్ నుండి స్క్రూ పడిపోయిందని గమనించి దానిని పరిశీలించిన ఆమె భర్త. అయితే లోపల లైట్ వేసి చూసినప్పుడు, హోల్డర్ లోపల కెమెరా ఉందని అతను గుర్తించి కంగుతిని.. ఇంటి యజమాని అశోక్ యాదవ్‌కు చెప్పిన భర్త. దీంతో ఎలక్ట్రీషియన్ ఈ పని చేసుంటాడని అతన్ని అడగమని యజమానిని కోరిన జంట. కానీ దానికి నిరాకరించి.. కేసు పెడితే జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మీకు హాని చేస్తాడని బెదిరించిన యజమాని. దీంతో ఎలక్ట్రీషియన్ మరియు ఇంటి యజమానిపై అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన జంట. ఇంటి యజమాని అశోక్ యాదవ్‌ను అరెస్టు చేయగా.. పరారీలో ఉన్న ఎలక్ట్రీషియన్ చింటు కోసం గాలిస్తున్న పోలీసులు.



### వైమానిక శక్తిలో
## చైనాను అధిగమించిన భారత్

ప్రపంచ వైమానిక దళాల శక్తిసామర్థ్యాల్లో భారత వాయుసేన సత్తా చాటింది. ఇప్పటివరకు ఆసియాలో అగ్రగామిగా ఉన్న చైనాను వెనక్కి నెట్టి, ప్రపంచంలోనే మూడో అత్యంత శక్తిమంతమైన వైమానిక శక్తిగా అవతరించింది. 'వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడ్రన్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్' తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో ఈ విషయం స్పష్టమైంది.ప్రపంచవ్యాప్తంగా 103 దేశాలకు చెందిన 120 రకాల వైమానిక సేవలను విశ్లేషించి డబ్ల్యూడీఎంఎంఏ ఈ ర్యాంకులను ప్రకటించింది. ఈ జాబితాలో అగ్రరాజ్యం అమెరికా 242.9 ట్రూ వాల్యూ రేటింగ్ స్కోర్‌తో మొదటి స్థానంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. ఆ తర్వాత 114.2 టీవీఆర్ స్కోర్‌తో రష్యా రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక, 69.4 టీవీఆర్ పాయింట్లతో భారత వాయుసేన మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇప్పటివరకు మూడో స్థానంలో ఉన్న చైనా 63.8 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది.ఈ జాబితాలో జపాన్ (58.1), ఇజ్రాయెల్ (56.3), ఫ్రాన్స్ (55.3) వరుసగా ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో నిలిచాయి. మరోవైపు, పాకిస్థాన్ వైమానిక దళం 46.3 రేటింగ్‌తో 18వ స్థానానికి పరిమితమైంది. ఈ తాజా ర్యాంకులు భారత వైమానిక దళం ఆధునికీకరణ, పెరుగుతున్న సామర్థ్యాలకు అద్దం పడుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



### గుజరాత్‌లో కొత్త మంత్రుల ప్రమాణం.. మంత్రివర్గంలో
## టీమిండియా క్రికెటర్ భార్యకు చోటు

గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. 26 మంది సభ్యులతో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసింది. శుక్రవారం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కొత్త మంత్రులతో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గంలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు కూడా చోటు దక్కింది. ఆమె కూడా ఇవాళ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా తన కూతురుతో కలిసి హాజరయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మంత్రులంతా నిన్న మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వారి రాజీనామాలను ఆమోదించారు.